# గిరిజన మహిళపై పోలీసుల థర్డ్ డిగ్రీని తీవ్రంగా ఖండిస్తున్న బిజెపి

- జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి
- రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు
- హెూంమంత్రిని భర్తరఫ్ చేయాలి
- పోలీసు అధికారులను విధుల నుంచి తొలగించాలి
- బాధితురాలికి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్




దేవరకొండ, ఆగస్టు 22(తీన్మార్ న్యూస్): గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను తక్షణమే ఉద్యోగం నుండి తొలగించి, బాధిత కుటుంబానికి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున అర్ధరాత్రి ఎల్బీనగర్‌హాపోలీసుల థర్డ్ డిగ్రీలో తీవ్రంగా గాయపడ్డ లక్ష్మి కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే, ఆమె పట్ల అత్యంత క్రూరంగా వ్యవహరించిన తీరు అమాన వీయమన్నారు. రాత్రంతా పోలీస్ స్టేషన్ లో ఉంచి థర్డ్ డిగ్రీ ప్రయోగించి, మహిళపై మోకాళ్లు, పిక్కలు, తొడలపై లాఠీలతో చితకబాదడం దుర్మార్గమన్నారు. నగరం నడిబొడ్డున జరిగిన సంఘటనకు నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే హెూంమంత్రిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమండ్ చేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు పోలీసులు కేవలం బడుగు బలహీన వర్గాల మీద గిరిజన దళితుల మీదనే పని కట్టుకొని హింసిస్తున్నారు. దేశంలో ఎక్కడో సంఘటన జరిగితే స్పందించే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఅర్ నగరంలో జరిగిన జరిగిన సంఘటనకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బాధితురాలి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కేతావత్ లాలూ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, రాష్ట్ర నాయకులు కళ్యాణ్ నాయక్, పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, డిండి మండల అధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, తిరుపతి గౌడ్, సొమిడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎమ్ లను పర్మినెంట్ చేయాలి

- జిల్లా నేత జయప్రకాశ్ డిమాండ్



జోగులాంబ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 22(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్ లను బేషరతుగా పర్మినెంట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్ లు జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ ను కలిసి వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2008 లో సెకండ్ ఏఎన్ఎమ్ లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో, రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ మెరిట్ ఆధారంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు.16 ఏళ్ళుగా విధులు నిర్వర్తించారు. సబ్ సెంటర్ లో ప్రజలకు అన్ని రకాల వైద్యఆరోగ్య సేవలు అందించిన వీరిని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. తెలంగాణ రాష్ట్రము వచ్చిన వెంటనే తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటరని ఎంతో ఆశ తో ఎదురు చేసిన వీరిని విస్మరించడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మధ్య కాలంలో కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టంట్లను, లెక్చలర్ లను, విఆర్ఎ లను, తదితర కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించినట్లుగానే సెకండ్ ఏఎన్ఎమ్ లను కూడా ప్రభుత్వము పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ కోర్కెల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ను, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ను కలిసి తమ గోడు వెళ్లబోసుకోవడానికి బయలు దేరితే సెకండ్ ఏఎన్ఎమ్ లను నిర్బంధించడం ఎంత వరకు సమంజసం అని ఆయన అన్నారు. ఈ నెల 5వ తేది నుండి 14తేదీ వరకు అన్ని రకాల నిరసనలు తెలియజేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేనందు వల్ల ఈ నెల 16నుంచి తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు వెళ్ళ వలసి వచ్చింది అని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము స్పందించి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న 5690సెకండ్ ఏఎన్ఎమ్ లను తక్షణమే వారిని రెగ్యులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు.

# వందల మంది రోగులకు ఒకే డాక్టర్, ఒకే స్టాఫ్ నర్సు నా.....?

- అల్లిక వెంకటేశ్వర రావు కూసుమంచి పిహెచ్సి ఆకస్మిక తనిఖీ
- ప్రజలకు అందుతున్న వైద్యంపై అసంతృప్తి







పాలేరు, ఆగస్ట్ 22(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులు ఎంత దారుణంగా ఉన్నాయో కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చూస్తే తెలుస్తుందని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలోనీ పిహెచ్సి ఆయన సందర్శించారు. హాస్పిటల్ ప్రధాన వైద్యాధికారినీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్పిటల్ కి వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఆసుపత్రిలోనే వైద్య పరీక్షలు చేపించున్నారు. వైద్యం ఎలా అందిస్తున్నారని హాస్పిటల్ కి వచ్చిన వారిని వాకబ్ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రోజూ ఈ పీహెచ్సీలో 150 వరకు ఓపి లు వస్తున్నాయి. ఐదుగురు మహిళలకు ఇక్కడే డెలివరీ చేశారు. కానీ ఒక డాక్టర్, ఒక నర్సు మాత్రమే ఉండడం వల్ల రోగులకు సరైన వైద్యం అందినట్టు కనపడడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన సదుపాయాలు అందుబాటులో లేవని అన్నారు. గత 6ఏళ్ల క్రితం కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చే ప్రతిపాదనలు వచ్చిన ఇప్పటివరకు దృష్టి సారించాకపోవడం బాధాకరం అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాలేరులో బీఎస్పీ జెండా ఎగరబోతుందని జోస్యం చెప్పారు.

# బిజెపి, బిఆర్ఎస్ నిరుద్యోగ యువతకు అన్యాయం చేసింది

### డివైఎఫ్ఐ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి




హనుమకొండ, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 25 నుంచి 27 వరకు హసన్ పర్తి శ్రీ శుభమస్తు గార్డెన్ లో నిర్వహిస్తున్నామని వాటిని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు.

దేశంలోని యువతకు ఉద్యోగాలు లేక చాలా ఇబ్బందులు పడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ప్రకటనలతో కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలలో ఏళ్ల తరబడి పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు, యువతకు ఉపాధి కల్పించాలని సోయి ప్రభుత్వాలకు లేకుండా పోతుందని విమర్శించారు.

ఎన్నికలు వచ్చినప్పుడు యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని తర్వాత మోసం చేస్తున్నారని, బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ఎందుకు నెరవేర్చలేకపోయారని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ విధానాలపై యువతను పోరాటానికి సిద్ధం చేసేందుకే రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మవరపు సాంబమూర్తి, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవిలు పాల్గొన్నారు.


# కందాళకు సీటు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఇంటూరి శేఖర్



పాలేరు, ఆగస్టు 22(తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి పాలేరు సీటు ఖరారు పట్ల డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. మొదటి నుండి ఎమ్మెల్యే కందాళకు సీటు వస్తుందనే నమ్మకం మా అందరికీ ఉందని తెలిపారు. ఈరోజు మా నమ్మకం నిజమైందని అన్నారు. ఎమ్మెల్యే కందాళ ప్రజల మనిషిగా నియోజకవర్గ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నియోజకవర్గంలో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం, పేద పిల్లల చదువులకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత ప్లేట్లు, గ్లాసులు పంపిణీ, ప్రతి గ్రామంలో గుడి, చర్చి, మజీద్ నిర్మాణాలకు లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. వందల మంది పేద ప్రజలకు వేలు, లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన మంచి మనసున్న మనిషి కందాళ ఉపేందర్ రెడ్డి అని కొనియాడారు. ఇంతటి సేవ చేసే నాయకుడు మనకు ఉండడం మన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ ఏడాది చివరిలో రానున్న ఎన్నికల్లో తప్పకుండా కందాళ విజయం సాధిస్తారని సీఎం కేసీఆర్ కు గిఫ్ట్ గా ఇస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అయన గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు.

# రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

- చందంపేట ఎంపీపీ, జడ్పీటీసీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ



దేవరకొండ, ఆగస్టు 22(తీన్మార్ న్యూస్): తమ డిమాండ్ లను నెరవేర్చాలని గత 16 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న రెండవ ఏఎన్ఎం లకు మద్దతునిస్తూ వారికి సంఘీభావం తెలిపిన చందంపేట ఎంపీపీ పార్వతి చందు నాయక్, జడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

రెండవ ఏఎన్ఎం ల న్యాయపరమైన డిమాండ్ లు

1) నోటిఫికేషన్ రద్దు చేయాలి.
2) 100% గ్రాస్ సాలరీ ఇవ్వాలి.
3) ఎలాంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలి.
4) దురదృష్టవశత్తు మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేసియ ఇవ్వాలి.
5) హెల్త్ కార్డు ఇవ్వాలి.
6) 8గంటల పని విధానాన్ని అమలు చేయాలి.
7) ఉద్యోగ భద్రత కల్పించాలి. తక్షణమే వారి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 16 సంవత్సరాలనుండి ప్రజలకు గ్రామీణ ప్రాంతాలలో ఉంటూ కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్నారు, కరోనా మహమ్మారి లోకూడా వారి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి, తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు దగ్గర ఉంటూ వైద్య సేవలు అందించిన రెండవ లను ఏలాంటి షరతులు, రాత పరీక్షలు లేకుండా వారి సర్వీస్ ని మరియు వయస్సు ని పరిగణంలోకి తీసుకోని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నోముల మల్లయ్య యాదవ్, చందంపేట మాజీ సర్పంచ్ జర్పుల బాధ్యనాయక్, బుడ్డోని తండా సర్పంచ్ మూడవత్ బాలు, వాంకూనవత్ ఖండియా నాయక్, గుద్దేటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# యశీల్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ స్ పార్టీలో భారీ చేరికలు

- కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన గ్రంథాల చైర్మన్ అమరెందర్ గౌడ్



భువనగిరి రూరల్, ఆగష్టు 22(తీన్మార్ న్యూస్): మండలంలోని బస్వాపురం గ్రామం నుండి బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యశీల్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది కాంగ్రెస్ & బీజేపీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల-వెంకటస్వామి యాదవ్ మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ కదువ కప్పి పార్టీలో ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భువనగిరి నియోజకకర్గంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరాం అని మచ్చ కాశీనాథ్, పార్టీలో చేరిన ఉడుత నరేష్, ఏశాల రాజు, రాసాల వెములేష్, అన్నంపట్ల యాదగిరి, బోధాసు రమేష్, రాసాల కొమురయ్య, పాముల యాదయ్య, దూసరి విజయ్, తదితరులు తెలియజేశారు. రాబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో పైళ్ళ శేఖర్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపిస్తాం తెలిపారు.

ఈ కార్యక్రమంలో కస్తూరి మంజుల శ్రీశైలం, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, కార్యదర్శి ఓం ప్రకాశ్, యువనాయకులు జడల యాశీల్ గౌడ్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మహిళ మండలి అధ్యక్షురాలు దుర్గపతి చంద్రమ్మ, కార్యదర్శి మర్రి వెంకటేష్, చెరువు చైర్మన్ ఉడుత శ్రీశైలం, రాసాల శ్రీశైలం, మాజీ సర్పంచ్ మచ్చ కృష్ణ, దూసరి కృష్ణ, పులి లక్ష్మినర్సయ్య, మచ్చ బిక్షపతి, మచ్చ వెంకట్ నర్సు, యూత్ అధ్యక్షులు సామల వినయ్ కుమార్, కార్యదర్శి ఉడుత నవీన్ కుమార్, ఉడుత వెంకటేష్, ఉడుత రాజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీ మహిళలకు 12 సీట్లు కేటాయించాలి



మక్తల్, ఆగస్టు 22(తీన్మార్ న్యూస్): ఢిల్లీలో మహిళల బిల్లు కోసం ధర్నా చేసిన ఎమ్మెల్సీ కవిత నేడు బీసీ మహిళలకు 12 సీట్లు కేటాయించి తన నైతికతను విరిపించుకోవాలని బీసీ ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కే రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంలో బీసీ మహిళలకు ఎమ్మెల్యే సీట్లను కేటాయించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ సీట్లను బిసి మహిళలకు కేటాయించకపోవడం మహిళల పట్ల ఆ పార్టీకి ఉన్నా చిత్త శుద్ధి ఎందో ఈ సమాజం అర్థం చేసుకోవాలనీ అన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించకపోవడం తెలంగాణలోని బీసీ మహిళలను అవమానించినట్టు అని అన్నారు బంగారు తెలంగాణలో బిసి మహిళలను బిఆర్ఎస్ ప్రభుత్వం బంది చేసిందని ఎద్దేవా చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీ సీట్లు కేటాయించాల్సిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రాజ్యాంగం స్ఫూర్తికీ విఘాతం కలిగేటట్లు సీట్లు కేటాయించడం వెలమ రాజకీయ పరిపాలనకు నిదర్శనం అన్నారు. దీనికి వ్యతిరేకంగా మహిళలు మండలి సభ్యులు చైతన్యవంత మైనటువంటి మహిళా లోకం వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. జనాభాలో 62 శాతం ఉన్నటువంటి బీసీలకు 22 సీట్లు కేటాయించడం ఐదు శాతం ఉన్న రెడ్డిలకు 40 సీట్లు కేటాయించడం 0.5 శాతం ఉన్న వేలమలకు 12 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తానికి తెలంగాణలోని బీసీలకు మరియు బీసీ మహిళలను టిఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ మహిళలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిసి ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.లింగం గౌడ్, బిసి నాయకులు ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, తిరుపతయ్య గౌడ్, వెంకటన్న, వీరేష్ ,రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధం

- ఆలేరు మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్



ఆలేరు, ఆగస్టు 22(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలో పోటీ చేయడానికి సిద్ధమని హైకోర్టు అడ్వకేట్, మాజీ జడ్పిటిసి బొట్ల పరమేశ్వర్ అన్నారు. మంగళవారం బోనగిరి పట్టణ కేంద్రంలోని సుమంగలి ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో పద్మశాలీలకు దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ సీట్లను కేటాయించాలని కోరారు. సెప్టెంబర్ 3న హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియంలో జరిగే పద్మశాలి శంఖారావాన్ని విజయవంతం చేయాలని ఆయన పద్మశాలీలకు పిలుపునిచ్చారు.మన హక్కుల కోసం పద్మశాలీల ంతా ఐక్యంగా పోరాటం చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పద్మశాలి పక్షాన ఆలేరు నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఆయన సమావేశంలో ప్రకటిం చారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పద్మశాలీలు పాల్గొన్నారు.

